జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం | 2 | మార్చి | 2026 | పేజీలు: 8



కళలకు అద్దం పట్టిన "సారంగ్" 7



# నేను మాట నిలబెట్టుకున్నా

## కాంగ్రెస్‌ను నిలదీయండి: కేంద్ర మంత్రి బండి సంజయ్

బీజేపీ బలపర్చిన సర్పంచు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల ప్రోత్సాహక నిధులు అందజేస్తానన్న హామీని నిలబెట్టుకున్నానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని గన్నేరువరం మండలం పీచుపల్లి, కోహెడ మండలం విజయనగర్ కాలనీ గ్రామ పంచాయతీలకు తన ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు.

8



# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై నిషేధం కొనసాగింపు

## అనుమతి లేని డ్రోన్లు, డీజే సౌండ్స్‌పై చర్యలు

6

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ప్రజల భద్రత, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.



# నేనే రాజు నేనే మంత్రి

గత రెండు సంవత్సరాలలో కార్యదర్శుల హవా

ఇష్ట రీతిన పర్మిషన్లు, నో సెట్ బ్యాక్

ఎంబి రికార్డులో అవకతవకలు

సర్పంచులు అధికారంలోకి రావడంతో

ఒక్కొక్కటిగా వెలుగులోకి

6

## రహదారికి అడ్డుగా ఉన్న చెట్ల తొలగింపు గ్రామస్తుల హర్షం



కొడిమ్యాల, మార్చి 01 (ప్రజాజ్యోతి):

మండలంలోని దమ్మయపేట గ్రామంలో రహదారికి అడ్డుగా పెరిగి, ప్రమాదకరంగా మారిన చెట్ల కొమ్మలను ఆదివారం సర్పంచ్ పీట్ల అనూష శేఖర్ ఆధ్వర్యంలో తొలగించారు. గత కొంతకాలంగా ఈ చెట్ల కొమ్మలు రోడ్డుపైకి విస్తరించడంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటాన్ని గుర్తించిన సర్పంచ్ వెంటనే స్పందించారు. ఆధునిక కటింగ్ మిషన్ల సహాయంతో రోడ్డుకు అడ్డంగా ఉన్న కొమ్మలను తొలగించి మార్గాన్ని సుగమం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## మాదిగ అమరవీరులకు ఘన నివాళి



ఎండపల్లి,మార్చి 01, (ప్రజాజ్యోతి)

మండలంలోని రాజారాంపల్లి కూడలి వద్ద ఉమ్మడి వెల్గటూర్ మండల ఎంఆర్ పిఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల చిత్ర పటాలకు పూల మాల వేసి,కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన మాదిగ,ఉపకులాల బావి తరాల భవిష్యత్తు కోసం ప్రాణాలు అర్పించిన వారి త్యాగం వెలకట్టలేనిదని,మాదిగ అమరవీరులకు మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జోహార్లు తెలిపారు,ఈ కార్యక్రమంలొ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెనపల్లి సతీష్ సీనియర్ నాయకులు మంతెన లక్ష్మణ్,గజ్జెల రాజేశం,మంతెన శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షులు కనుకుట్ల రఘు ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్, లింగంపల్లి జస్వంత్, మంతెన సురేష్,చెన్న సతీష్, మల్లేశం,మంతెన చందు బచ్చల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల పాత గ్యాపకాలు

గొల్లపెల్లి మర్చి 1 (ప్రజాజ్యోతి)

మండలం లోని రంగధాముని పల్లి పాఠశాలలో 2006బి07 లో ఎస్ఎస్సి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన నిర్వహించారు 20 సంవత్సరాల క్రితం పాఠశాలలో జరిగిన అనుభవాలను గుర్తు చేసుకొన్నారు తమకు 10వ తరగతిలో ఉత్తమ మార్కులు రావడానికి ఉపాధ్యాయులు పడిన తాపత్రయాన్ని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గుర్తు చేసుకున్నారు అనంతరం తమకు విద్య నేర్పిన గురువులను సన్మానించారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామ్ మనోహర్ రావు ఉపాధ్యాయులు ఆనందరావు శరత్ భాగ్యలక్ష్మి చంద్రశేఖర్ శ్రీధర్ సంపత్ రమాదేవి రోహిణి సరిత రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల





కరీంనగర్ టౌన్, మార్చి 1 (ప్రజాజ్యోతి )

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమకారుల కృతజ్ఞత సభ ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి సుమారు 600 మంది ఉద్యమకారులు పాల్గొన్నారు.అమరవీరుల స్థూపం నుండి కలెక్టరేట్ సమీపంలోని ఫిలిం భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఫిలిం భవన్‌లో నగర అధ్యక్షుడు గోడిశాల రమేష్ గౌడ్ అధ్యక్షతన కృతజ్ఞత సభ జరిగింది. ఈ సందర్భంగా చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉద్యమకారులకు 250 గజాల భూమి కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ఇవ్వాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిజామాబాద్ సభలో ప్రకటించడం ఉద్యమకారులకు ఆనందాన్ని కలిగించిందన్నారు. హైకోర్టులో ఉద్యమకారులు దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రభుత్వం ఎనిమిది వారాల్లో కమిటీ ఏర్పాటు చేసి భూముల కేటాయింపుపై చర్యలు తీసుకోవాలని సూచించడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. అదేవిధంగా ఉద్యమకారులందరికీ గుర్తింపు కార్డులు, నెలకు రూ.25,000 పెన్షన్, హెల్త్ కార్డులు, ఉచిత బస్సు ప్రయాణం వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

గత ఎనిమిదేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ ఉద్యమకారులను ఏకం చేశామని, ప్రభుత్వం వెంటనే హామీలు అమలు చేయాలని కోరారు.కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు గోడిశాల రమేష్ గౌడ్ మాట్లాడుతూ సభను విజయవంతం చేసిన ఉద్యమకారులందరికీ ఉద్యమాభివందనాలు తెలిపారు. ఐక్యంగా ఉంటే ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేసే దిశగా ముందుకు సాగవచ్చని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు రామరాజు రామారావు, రాష్ట్ర కార్యదర్శి దయ్యాల ఓం ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం లింగమూర్తి, ఊకంటి ఓంకార్, నగర కార్యదర్శి పెద్దపల్లి మధుసూదన్, నగర ఉపాధ్యక్షులు లింగంపల్లి సత్యనారాయణ, కేంసారం సమ్మయ్య, కోరెపు సుధాకర్, జిల్లా కార్యదర్శులు ఈసంపల్లి మదనయ్య, గడపల కోటేష్, కానవేని సతీష్ కుమార్, నగర సహాయక కార్యదర్శి పల్లె నారాయణ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి మంద వెంకన్న గౌడ్, నగర ప్రచార కార్యదర్శి వద్నాల రాజు, జిల్లా వైస్ చైర్మన్ కలర్ సత్తన్న, కోల అన్నారెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు కొమ్మిడి తిరుమల రెడ్డి, నగర మహిళా ఉపాధ్యక్షురాలు గుజ్జుల పద్మా రెడ్డి, పెద్దపల్లి జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ జ్యోతి తాకూర్, దూలం రాధికా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

రాయికల్, మార్చి 01 (ప్రజా జ్యోతి)



రాయికల్ మండలం రామాజీపేటలో మున్నూరుకాపు సంఘ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. సంఘ సభ్యుల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా బోలిశెట్టి నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కోల శంకర్, కార్యదర్శిగా దశమందం లక్ష్మణ్, సహ కార్యదర్శిగా దశమందం వెంకటరెడ్డి ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో ఐదుగురు సభ్యులు కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు అభినందించారు. సంఘ అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల విస్తరణకు కృషి చేస్తామని నూతన అధ్యక్షుడు బోలిశెట్టి నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండపేట పరువు హత్యపై తీవ్ర ఆగ్రహం

### నాగరిక సమాజానికే సిగ్గుచేటు: డా. మార్షల్ దుర్గం నగేష్

ఎన్టిపిసి, మార్చి 01 (ప్రజా జ్యోతి)



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా మండపేటలో చోటుచేసుకున్న కులాంతర వివాహ పరువు హత్య ఘటనపై సమతా సైనిక దళ్ (ఎస్ఎస్‌డీ) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.మార్షల్ దుర్గం నగేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రేమించి చట్టబద్ధంగా వివాహం చేసుకున్న జంటపై దాడి చేసి హత్య చేయడం నాగరిక సమాజానికే మచ్చగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సూర్యప్రకాశ్, సంధ్య ఇద్దరూ మేజర్లు కాగా, వారి వివాహాన్ని గౌరవించాల్సింది పోయి కులం పేరుతో దాడి చేసి హత్య చేయడం అమానుష చర్య అని ఖండించారు. తల్లి ఆరోగ్యం బాగాలేదని చెప్పి ఇంటికి పిలిపించి దారుణంగా హత్య చేయడం క్రూరత్వానికి పరాకాష్టగా నిలిచిందన్నారు. ఈ ఘటనలో నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు. భర్తను కోల్పోయిన సంధ్యకు ప్రభుత్వం పూర్తి భద్రత కల్పించడంతో పాటు బాధిత కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ప్రేమ వివాహాలు చేసుకున్న జంటలకు రక్షణ కల్పించడంలో పోలీసు వ్యవస్థ విఫలమవుతోందని విమర్శించిన ఆయన, ఇలాంటి పరువు హత్యలు పునరావృతం కాకుండా కఠిన చట్టాలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కులం పేరుతో ప్రాణాలు తీసే దారుణాలను సమాజం ఖండించాలని, రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డా. మార్షల్ దుర్గం నగేష్ పిలుపునిచ్చారు.

# స్వగ్రామానికి మాజీ మావోయిస్టు నేత అభయ్ రాక

### పెద్దపల్లి నుంచి పోటీ చేయాలని స్థానికుల విజ్ఞప్తి

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 01 (ప్రజాజ్యోతి):

దశాబ్దాల పాటు అజ్ఞాత జీవితం గడిపి ఇటీవల జనజీవన స్రవంతిలోకి చేరిన మాజీ మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ స్వగ్రామమైన పెద్దపల్లిని సందర్శించారు. సుమారు నాలుగు దశాబ్దాల అనంతరం ఆయన స్వగ్రామానికి రావడం స్థానికంగా ఆసక్తి రేకెత్తించింది. 2025 అక్టోబర్ 14న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో లొంగిపోయిన వేణుగోపాల్‌రావు, సాధారణ పౌరుడిగా తన బాల్య జ్ఞాపకాలను గుర్తుచేసుకునేందుకు పెద్దపల్లికి వచ్చినట్లు తెలిసింది. గ్రామానికి చేరుకున్న ఆయనను స్థానికులు, పాత మిత్రులు ఆత్మీయంగా స్వాగతించారు. ఈ సందర్భంగా బాల్య మిత్రుల కుటుంబ సభ్యులతో ముచ్చటించిన ఆయన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. సుమారు 44 సంవత్సరాల పాటు అండర్‌గ్రౌండ్ జీవితాన్ని గడిపినప్పటికీ స్వగ్రామంతో అనుబంధాన్ని కొనసాగించడం స్థానికులను ఆకట్టుకుంది.వేణుగోపాల్‌రావును కలిసిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు ఆయన రాజకీయాల్లోకి రావాలని కోరినట్లు సమాచారం. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని విజ్ఞప్తి చేయగా, దీనిపై



ఆయన స్పష్టమైన స్పందన ఇవ్వకుండా చిరునవ్వుతో సమాధానమిచ్చినట్లు తెలిసింది. మల్లోజుల వేణుగోపాల్‌రావు సిపిఐ (మావోయిస్ట్) పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా కీలక బాధ్యతలు నిర్వహించారు. 2010లో మావోయిస్టు నేత మల్లోజుల కోటేశ్వరరావు మరణానంతరం 'అభయ్' పేరుతో పార్టీ అధికార ప్రతినిధిగా వ్యవహరించారు. దీర్ఘకాలం అనంతరం మాజీ అగ్రనేతను ప్రత్యక్షంగా చూడడం పెద్దపల్లి ప్రజల్లో ఆశ్చర్యం, ఆసక్తిని కలిగించింది.

# పేదల పట్ల అపార సేవాభావం

## ఘనంగా ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి పుట్టినరోజు వేడుకలు





**వీణవంక, మార్చి 1( ప్రజాజ్యోతి):**
ఉమ్మడి కరీంనగర్ జిల్లా భసంత్ నగర్‌కు చెందిన ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ప్రస్తుతం మధ్యప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, ముఖ్యంగా పేదల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఆయన సేవలు విశేష ప్రశంసలు అందుకుంటున్నాయి. గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపర్చడంలో కీలక నిర్ణయాలు తీసుకుంటూ తన ప్రత్యేక ముద్ర వేస్తున్నారు. నరహరి పుట్టినరోజు సందర్భంగా వీణవంక మండలం వాలభాపూర్ గ్రామానికి చెందిన ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదే గుణ సాగర్ ఆధ్వర్యంలో పాత్రికేయ మిత్రబృందం కలిసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, యువత పాల్గొన్నారు.

ప్రజల పట్ల అపారమైన కట్టుబాటుతో పనిచేస్తున్న నరహరి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి సమాజానికి విశేష సేవలు అందించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆకాంక్షించారు.

### సాధారణ కుటుంబం నుంచి ఐఏఎస్ స్థాయికి



సాధారణ కుటుంబం నుంచి ఐఏఎస్ స్థాయికి ఎదిగి దేశ సేవలో కీలక పాత్ర పోషించడం గర్వకారణం అన్నారు ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్. ముఖ్యంగా మధ్యప్రదేశ్ రాష్ట్రంలో వైద్య ఆరోగ్య రంగంలో పేదలకు మెరుగైన సేవలు అందించేందుకు తీసుకుంటున్న చర్యలు అభినందనీయం" అని అన్నారు. పాత్రికేయ మిత్రులు మాట్లాడుతూ, "నరహరి పదవిని ప్రతిష్ఠగా కాకుండా బాధ్యతగా భావించి ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు . గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పం యువతకు ఆదర్శం" అని పేర్కొన్నారు.

# వెంగళాపూర్ గౌడ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**అధ్యక్షులుగా గుర్రం మహేష్‌గౌడ్**

**ఉప అధ్యక్షులుగా రంగు రవీందర్ గౌడ్**

**గొల్లపెల్లి మర్చి 1 (ప్రజాజ్యోతి)**
మండలం లోని వెంగళాపూర్ గ్రామంలో గౌడ సంఘం సభ్యులు అందరు కలిసి అధ్యక్షుని ఉప అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అందరి సమక్షంలో నిర్వహించిన సమావేశంలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అందరి ఆమోదంతో నూతన బాధ్యతలను అప్పగించరు. కార్యవర్గం హర్షం వ్యక్తం చేశారు.



**ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం**

అధ్యక్షుడు గుర్రం మహేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు రంగు రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జాన చిన్న మల్లేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు రంగు సత్తన్నగౌడ్ రంగు వినోద్ గౌడ్ సింగం మహేష్ గౌడ్ బుర్ర శంకరయ్య గౌడ్ మరియు కుల పెద్దలు . ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు గుర్రం మహేష్ మాట్లాడుతూ నన్ను నమ్మి ఏకగ్రీవంగా ఎన్నుకున్న వెంగళాపూర్ గౌడ సంఘం సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు అందరినీ కలుపుకుని సంఘం అభివృద్ధికి కుల బాంధవుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యక్షుడు రంగు రవీందర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి జాన చిన్న మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కార్యవర్గ సభ్యులైన రంగు సత్తన్న గౌడ్ రంగు వినోద్ గౌడ్ సింగం మహేష్ గౌడ్ బుర్ర శంకరయ్య గౌడ్ లతో కలిసి సమన్వయంతో పని చేస్తామని వివరించారు నూతన కార్యవర్గానికి కుల సభ్యులు గుర్రం మల్లేష్ రంగు జెలందర్ రంగు సెంకరయ్య రంగు బుమన్న రంగు నరేష్ జనపెద్ద మల్లేష్ రంగు మహేష్ గౌడ్ బొంకంటి తిరుపతి శుభాకాంక్షలు తెలిపారు.

# విజ్ఞాన్ స్కూల్ పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సభ




**ఎల్లారెడ్డిపేట, మార్చి 1( ప్రజాజ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో స్థానిక విజ్ఞాన్ ప్రైవేట్ పాఠశాల లో శనివారం రాత్రి 10వ తరగతి 2025 బి2026 బ్యాచ్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ,సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి ,ఎంఈఓ కృష్ణ హరే ,సర్పంచ్ల ఫోరం కన్వీనర్ తో దొమ్మాటనరసయ్య ,గ్రామ సర్పంచి ఎలగందుల నరసింహులు ,మార్కెట్ కమిటీ చైర్మన్ సహారా బేగం, కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థి జీవితంలో మొదటి కీలక మెట్టు అని పేర్కొన్నారు. ఇది భవిష్యత్తు ఉన్నత శిఖరాలకు పునాది వంటిదని ఈ దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేయాలని సూచించారు .పదవ తరగతి పరీక్షల్లో జీవిత క్రమశిక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయని ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సాధించి ఉన్నత స్థాయిలో అవరోధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల నిర్వహణ బృందం విద్యార్థులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు .అనంతరం సాంగ్, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.




# మున్సిపల్ వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డికి ఘన సన్మానం



**మంథని, మార్చి 01 (ప్రజాజ్యోతి) :**
మంథని మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన సహేందర్ రెడ్డికి ఆదివారం ఎస్ఆర్ సినిమా హాల్ సిబ్బంది ఘనంగా సన్మానం నిర్వహించారు. మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురిలో ఉన్న ఎస్ఆర్ సినిమా థియేటర్ హాల్ సిబ్బంది, ఆయన వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సహేందర్ రెడ్డితో పాటు ఆయన సోదరుడు, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్, మంథని రెడ్డి సంఘం అధ్యక్షుడు సురేందర్ రెడ్డిను కూడా ఘనంగా సన్మానించారు. ప్రజా సేవలో నిబద్ధత, అంకితభావంతో ముందుకు సాగుతున్న రెడ్డి సోదరుల సేవలను సిబ్బంది ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ సినిమా హాల్ మేనేజర్ అభిలాష్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్, ఆపరేటర్ సాయి, అజయ్, సిబ్బంది వేణు, కిషన్, శంకర్, విష్ణు, విఘ్నేష్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# మున్సిపల్ వైస్ చైర్మన్ జావిద్ ని సన్మానించిన ఆటో డ్రైవర్లు



**జమ్మికుంట, మార్చి 1( ప్రజాజ్యోతి):**
జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ (జావిద్)ను ఆదివారం కొత్తపల్లి--మడిపల్లి చౌరస్తా ఆటో యూనియన్ సభ్యులు ఆయన నివాసంలో కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ జావిద్ మాట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు పథకం అమలులోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల ఆదాయం తీవ్రంగా తగ్గిందని పేర్కొన్నారు. ఇప్పటికే కష్టకాలంలో ఉన్న ఆటో డ్రైవర్లు రోజువారీ సంపాదనపై ఆధారపడే పరిస్థితుల్లో ఉన్నారని అన్నారు. ప్రభుత్వ పరంగా ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సహాయ పథకాలు అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన ఆటో డ్రైవర్లకు ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ గృహాల సౌకర్యం కల్పించాలని కోరారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు పి. శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కే. శ్రీనాథ్, ఖజాంచీ కుమార్, మాజీ అధ్యక్షుడు ఎండి. హబీబ్ పాషా, రామారావు, మల్లేష్, రమేష్, డి. శ్రీనివాస్, సురేష్, మామిడి రాజేందర్ తదితర ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఏంఆర్పిఎస్ అమరవీరులకు నివాళులు



**వేములవాడ, మార్చి 1( ప్రజాజ్యోతి):**
ఆదివారం రోజున వేములవాడ రూరల్ మండలం నూకలమర్రిగ్రామంలో ఎం.ఆర్పి.ఎస నూకలమర్రి, గ్రామశాఖఅధ్యక్షులు, దొంతుల.సంజీవ్,ఆధ్వర్యంలోఎస్సి,వర్గీకరణ,ఉద్యమంలో,అసువులుబాసినఅమర,వీరులకు,ఏస్సీ,ఎస్టీ,బీ.సీ,ఓ.బిసి,కులబంధవులతోఘనంగానివాళులర్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నూకలమర్రి గ్రామ, సర్పంచ్, జుట్టు.నరేష్, నాయకులుబొడ్డు. రాములు, సామల్ల.ప్రతాప్, పిట్టల.వెంకటేష్,దొంతుల.అంజనీకుమార్,ఉపసర్పంచ్,పాలకుర్తిశంకరయ్య, గశికంటి.రాజయ్య,బూరుగు.లక్ష్మణ్,పొత్తూరి.సంపత్,ఆవునూరి.దాసు,పాలకుర్తి.సుమిత్,మొండి.మల్లయ్య,సామల్ల.రాజు,సుల్తాన్.పర్శరాములు,దొంతుల.నర్సయ్య,ఇసంపెల్లి.మల్లయ్య,సముద్రాల.కమలాకర్,రోమల.సురేష్,పొత్తూరి.నరేష్,గుగులోత్.తిరుపతి,గ్రామప్రజలుపాల్గొన్నరు.

# స్వచ్ఛ 'తుంగూర్' కోసం సర్పంచ్, పాలకవర్గం శ్రమదానం

**బీర్ పూర్, మార్చి 1( ప్రజాజ్యోతి):**

గ్రామస్తుల్లో మార్పు రావాలి.. గ్రామం పరిశుభ్రంగా ఉండాలనే లక్ష్యంతో తుంగూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులు నడుం బిగించారు. ఆదివారం సెలవు దినం అయినప్పటికీ, గ్రామంలోని బతుకమ్మ వాగు వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ రావు మాట్లాడుతూ.. గ్రామం నడిబొడ్డున ఉన్న బతుకమ్మ వాగు వద్ద చెత్త వేయవద్దని గతంలో పలుమార్లు ప్రజలకు అవగాహన కల్పించామని, చాటింపు కూడా వేయించామని తెలిపారు. అయినప్పటికీ కొందరిలో మార్పు రాకపోవడంతో, స్వయంగా తామే రంగంలోకి దిగి ఈ శ్రమదాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. "స్వచ్ఛ తుంగూర్" లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రయాణంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. రోడ్లపై, మురుగు కాలువల్లో మరియు వాగుల్లో చెత్త వేసి పరిసరాలను అపరిశుభ్రం చేయవద్దని గ్రామస్తులను కోరారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉంటేనే గ్రామం ఆరోగ్యవంతంగా ఉంటుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలం లింగన్న, వార్డు సభ్యులు బండారి తిరుపతి, ఇంద్రాల తిరుపతి, దోసరాపు శ్రీనివాస్, ఉయ్యాలా రాజశేఖర్, మద్రిపెల్లి లాస్య శ్రీనివాస్, మామిడిపెల్లి అనూష రవిచంద్ర, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.





## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్.





**వేములవాడ, మార్చి 01 (ప్రజా జ్యోతి)**

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రహల్లాద పర్వతంపై వెలిసినశ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామికళ్యాణమహోత్సవంలో రాష్ట్రప్రభుత్వవిప్ఆది.శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమం లో గ్రామసర్పంచ్,కటకం. మల్లేశం,ఆలయ చైర్మన్, కొండ.లక్ష్మణ్ వారి ఆధ్వర్యంలోస్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు 11గంటల45నిమిషాలకు స్వామివారికళ్యాణం జరిగింది. ఆలయఅర్చకులు, కొదమగండ్ల.శ్రీకాంత్ఆచార్యులు, ఆధ్వర్యంలోకళ్యాణం, కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తీపిరెడ్డి. లత,కరుణాకర్ రెడ్డి అన్నదానం చేశారు.

## చొప్పదండి జడ్పీహెచ్ఎస్ (బాలురు)లో మధ్యాహ్న భోజనం పై విద్యార్థుల అసంతృప్తి

### నాణ్యత లేని భోజనం... ఆకలితోనే తరగతులు.. ఇంటికి వెళ్లాకే తృప్తి..

**చొప్పదండి, మార్చి 1 (ప్రజాజ్యోతి):**



చొప్పదండి మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ (బాలురు)లో మధ్యాహ్న భోజన పథకం అమలుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాఠశాలలో అందిస్తున్న భోజనం నాణ్యత లేనిదిగా ఉండడంతో విద్యార్థులు దానిని తినలేక ఆకలితోనే రోజంతా గడుపుతున్న పరిస్థితి నెలకొని ఉంది. మధ్యాహ్న భోజనాన్ని తినలేక విద్యార్థులు చెత్తకుండీలో వేస్తున్నారు. ఉడికి ఉడకని కూరలు, నీళ్లలా ఉన్న సాంబారుతో తినలేకపోతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సాయంత్రం ఇంటికి చేరుకున్న తర్వాతే పిల్లలు తృప్తిగా భోజనం చేస్తున్నారని తల్లిదండ్రులు వాపోయారు. పాఠశాలలో ఇచ్చే అన్నం కూరలు రుచి లేకుండా ఉండడంతో పాటు సరైన పరిమాణంలో అందించకపోవడం వంటి ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారానికి మూడు గుడ్లు ఇవ్వాల్సి ఉండగా సక్రమంగా ఇవ్వడం లేదని విద్యార్థులు చెప్పారు. ఆకలితోనే తరగతుల్లో కూర్చోవలసి రావడంతో విద్యార్థులు చదువుపై కూడా ప్రతికూల ప్రభావం పడుతోందని తల్లిదండ్రులు అంటున్నారు. మధ్యాహ్న భోజనం పథకం విద్యార్థుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించి పాఠశాల హాజరు పెంచాలని ఉద్దేశంతో అమలు చేస్తున్నప్పటికీ, ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు అన్న విమర్శలు వస్తున్నాయి. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయకపోవడమే ఈ దుస్థితికి కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి భోజన నాణ్యతను మెరుగుపరచాలని, వంటకాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**బూజునూర్, మార్చి 1( ప్రజాజ్యోతి):**




జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బూజునూర్ హైస్కూల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. నేషనల్ సైన్స్ డే సందర్భంగా బూజునూర్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని 8 ప్రాథమిక, అప్పర్ ప్రాథమిక పాఠశాలల నుండి 3, 4, 5 తరగతులకు చెందిన 48 మంది విద్యార్థులు వివిధ సైన్స్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సబ్జెక్టు క్విజ్ పోటీలో సిరిసేడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించగా, రాచపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. సైన్స్ ఎగ్జిబిట్స్‌లో సీతంపేట పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం, బూజునూర్ పాఠశాల ద్వితీయ స్థానం, సిరిసేడు ఎస్సీ కాలనీ పాఠశాల తృతీయ స్థానం దక్కించుకున్నారు. అలాగే డ్రాయింగ్, సాంగ్స్, బెలూన్ గేమ్స్ పోటీలలో పాతర్లపల్లి, సిరిసేడు, టేకుర్తి, వంతడుపుల పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి కె. రాములు హాజరై సైన్స్ యొక్క గొప్పతనం, శాస్త్రీయ ఆలోచన విధానం అవసరం గురించి విద్యార్థులకు వివరించారు. టెక్నాలజీని సమాజానికి మేలు చేసే విధంగా ఉపయో గించుకోవాలని సూచించారు. సభాధ్యక్షులుగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాలతి వ్యవహరించారు. వివిధ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు ఎంఈఓ కె. రాములు, ప్రధానోపాధ్యాయురాలు మాలతి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని రిసోర్స్ పర్సన్స్, హెడ్‌మాస్టర్లు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## ఏంఆర్పిఎస్అమరవీరులకు నివాళులు



**గంభీరావుపేట, మార్చి, 1 (ప్రజా జ్యోతి):**

గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున ఎంఆర్పిఎస్ మండలఅధ్యక్షులు, బరుకుటం తిరుపతి ఆధ్వర్యంలోఎస్సి,వర్గీకరణ, ఉద్యమంలో అసువులు బాసిన వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపధ్యక్షులు తుడుం ప్రశాంత్ , నాయకులు ఇరిగి పర్శరాములు , బంధామిది దేవయ్య , మహేష్, వెంకటేష్, శ్యామ్,శ్రీకాంత్, బాలరాజ్, రాము, లక్ష్మణ్, దమ్మపేట బాలరాజు, అనిల్, సుధాకర్ తోపాటు పలువురు-ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నరు.

## మండల ఆర్,ఎం,పీ అసోసియేషన్,




**శంకరపట్నం, మార్చి1( ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో ఆర్ఎంపీల అసోసియేషన్ అధ్యక్షుడిగా మొలంగూర్ గ్రామానికి చెందిన పెంట సాంబయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆర్ఎంపీల సంఘం సీనియర్ నాయకులు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుని నియామకమైన పెంట సాంబయ్య కార్యదర్శిగా రాజాపూర్ గ్రామానికి చెందిన పెసరి వీరా అర్జున్ కోశాధికారిగా గుండేటి సమ్మయ్య తోపాటు కార్యక సభ్యులను ఏకగ్రీవంగా మండల సమావేశంలో ఎన్నుకున్నట్టు సీనియర్ నాయకులు తెలిపారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన పెంట సాంబయ్య మాట్లాడారు తన ఎన్నికకు కృషి చేసిన తోటి ఆర్ఎంపీల సంక్షేమం కోసం సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చి నియమకానికి కృషి చేస్తానని ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మాదిగ అమరవీరులకు ఘన నివాళి




**పెద్దపల్లి , మార్చి 01 (ప్రజా జ్యోతి)**

మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్, మండల ఇంచార్జ్ అంబాల నరేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన పోరాటంలో ప్రాణాలు అర్పించిన మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాల అభివృద్ధి కోసం అసువులు బాసిన అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ముప్పై ఏళ్ల సుదీర్ఘ ఉద్యమ ఫలితంగానే రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు దిశగా ముందడుగు పడిందని, మాదిగల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉండాలని తెలిపారు. అనంతరం అమరవీరుల స్మృతికి నిశ్శబ్దంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుక్క అశోక్, బొంకూరి నరేందర్, కుక్క శ్రావణ్ కుమార్, బొంకూరి నరసయ్య, కుక్క అంజయ్య, కుక్క రమేష్, కుక్క రవి తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల తిప్పలు

## ఉదయాన రక్త సేకరణ రాత్రికి ఫోనుకు ఫలితాలు




**సుల్తానాబాద్: మార్చి 1 (ప్రజా జ్యోతి)**
పట్టణంలోని 30 పడకల ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షల నిర్వహణలో నెలకొన్న లోపాలు రోగులకు నిత్యకృత్యంగా మారాయి. ఉదయం వేళల్లో రక్త నమూనాలు సేకరించి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి తరలిస్తున్నప్పటికీ, పరీక్షా ఫలితాలు రాత్రి వేళల్లో మాత్రమే ఫోన్ సందేశాల రూపంలో అందుతున్నాయి. దీంతో ఉదయం నుంచే ఆసుపత్రికి చేరుకున్న రోగులు సాయంత్రం వరకు నిరీక్షించి, చివరికి ఫలితాలు రాత్రి అందుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. ప్రత్యేకించి వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులతో వచ్చిన తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం ఖాళీ కడుపుతో రక్త నమూనాలు ఇచ్చి, రోజంతా ఆసుపత్రి ప్రాంగణం లోనే వేచి ఉండాల్సి వస్తోందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వచ్చిన ఫలితాలతో మరుసటి రోజు మళ్లీ వైద్యులను సంప్రదించాల్సి రావడం వల్ల ప్రయాణ ఖర్చులు పెరగడమే కాకుండా శారీరకంగా కూడా అలసటకు గురవుతున్నామని చెబుతున్నారు. సుల్తానాబాద్‌తో పాటు పరిసర మండలాల పలు గ్రామాల నుంచి ప్రతిరోజూ వందల సంఖ్యలో రోగులు ఇక్కడికి వస్తున్నారు. ప్రభుత్వాసు పత్రిలోనే ఉచితంగా పరీక్షలు, చికిత్స లభిస్తాయన్న నమ్మకంతో వచ్చే వారికి ఈ ఆలస్యం తీవ్ర నిరాశ కలిగిస్తోంది. అత్యవసర పరిస్థితుల్లోనూ ఫలితాలు ఆలస్యంగా రావడం వల్ల చికిత్స ప్రారంభంలో జాప్యం జరుగుతోందని పలువురు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, ఆసుపత్రిలో పూర్తి స్థాయి ల్యాబ్ సదుపాయాలు లేకపోవడం మరో ప్రధాన సమస్యగా మారింది. సాధారణ రక్తపరీక్షలకే జిల్లా కేంద్రంపై ఆధారపడాల్సి వస్తుండటంతో, ఇతర ప్రత్యేక పరీక్షల కోసం రోగులు ప్రైవేట్ నిర్ధారణ కేంద్రాలను ఆశ్రయిం చాల్సి వస్తోందని తెలుస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా లభించాల్సిన సేవలు అందకపోవడంతో ప్రైవేట్ కేంద్రాల్లో వేల రూపా యలు ఖర్చు చేయాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సామా జిక సంస్థల నాయకులు ఆసుపత్రి పరిస్థితిపై స్పందిస్తూ తక్షణమే పూర్తి స్థాయి ల్యాబ్ ఏర్పాటు చేయాలని, అవసరమైన పరికరాలు సమకూర్చాలని, సాంకేతిక సిబ్బంది నియామకం చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. రక్త నమూనాలను జిల్లా కేంద్రానికి పంపే విధానాన్ని తగ్గించి, స్థానికంగానే అన్ని పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి ఆసుపత్రి పరిస్థితి ని సమీక్షించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వాసుపత్రి సేవలు మెరుగుపడితేనే సామాన్యు లకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వస్తుందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

# శ్రీ వేణు గోపాల స్వామి రథోత్సవానికి మంత్రి అడ్లూరి కి ఆహ్వానం



**ఎండపల్లి , మార్చి 01 (ప్రజా జ్యోతి)**
తెలంగాణలో లోని పురాతన ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న గుల్లకోట శ్రీ వేణు గోపాల స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న సన్నాహక బ్రహ్మోత్సవాలు మార్చి5 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల లో బాగంగా మార్చి 4 నిర్వహించే రథోత్సవం కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వాన పత్రికలను సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు, ప్రజాప్రతినిధులకు ఆలయ కమిటీ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్, సభ్యులు గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్, పంచాయతీ పాలక వర్గ సభ్యులు ఆహ్వాన పత్రికలు అందజేసి కార్యక్రమానికి విచ్చేయాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ పాలక వర్గం,సభ్యులు,గ్రామస్తులు యువత పాల్గొన్నారు.

# ఎక్లాస్‌పూర్‌లో మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక

**మంథని మార్చి 01 (ప్రజాజ్యోతి) :**
మంథని మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామంలో మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా ఎర్ల లింగయ్య, ఉపాధ్యక్షుడిగా బండి చంద్రశేఖర్, కార్యదర్శిగా రావుల స్వామి, ముఖ్య సలహాదారుగా బుర్దర్తి లక్ష్మణ్‌లను ఎంపిక చేశారు. కార్యవర్గ సభ్యులుగా దండె ముత్తయ్య, చిగురు రాజు, ఎర్ల తిరుపతి, బొడ్డు మహేష్, భద్రపు లక్ష్మణ్, బొడ్డు సదానందం, మోతుకూరి రాజు, భద్రపు శేఖర్, ఎర్ల శివ నారాయణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, సంఘ ఐక్యత, సామాజిక సేవలపై కమిటీ దృష్టి సారిస్తుందని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విజ్ఞాన విహార యాత్రలో పత్తిపాక విద్యార్థులు




**ధర్మారం మార్చి1 (ప్రజా జ్యోతి న్యూస్):**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆదివారం రోజున కరీంనగర్ లోని పలు సందర్శనీయ స్థలాలకు విజ్ఞాన విహార యాత్రకు తరలి వెళ్లారు. ఎలగందుల ఖిల్లా కోటను సందర్శించి దాని ఆవశ్యకతను తెలుసుకున్నారు.ఈ కోట 12వ--13వ శతాబ్దాల్లో నిర్మాణం ప్రారంభం అయి కాకతీయుల కాలంలో ప్రాధాన్యత పొంది, తరువాత వివిధ ముస్లిం రాజ వంశాల పరిపాలనలో వెలుగొంది.నిజాం కాలంలో చివరి ప్రధాన పరిపాలన కేంద్రంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న విద్యార్థులకు వివరించారు.అలాగే ఈ కోట సుమారు 200 అడుగుల ఎత్తైన కొండపై నిర్మాణం చేశారని, బలమైన రాతి గోడలు, బురుజులు, రహస్య మార్గాలు దేవాలయ, మసీదు అవశేషాలు కోటలో విద్యార్థులకు చూపిస్తూ పర్యటన ముందుకు సాగింది. ఒకప్పుడు జిల్లా ప్రధాన కేంద్రంగా ఉన్న ఎలగందుల కోట ప్రస్తుతం ముఖ్య పర్యాటక స్థలంగా ఉందని మల్లన్న తెలిపారు. ఇది మన చారిత్రక వారసత్వానికి ప్రతీక అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తర్వాత కరీంనగర్ లోని రైల్వే స్టేషన్ సందర్శించిన విద్యార్థులు భారతీయ రైల్వే పనితీరును పరిశీలించి స్టేషన్ మాస్టారు తో రైళ్ళ రాకపోకలు ప్రయాణ విధానాలపై ముచ్చటించారు. ఆ తర్వాత లోయర్ మానేరు డ్యామ్ లో బోటింగ్ చేసి,ఉజ్వల పార్క్, డీర్ పార్క్ లను సందర్శించి వివిధ రకాల పక్షులను చూస్తూ ఆనందోత్సాహాలతో సందడి చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు నూతి మల్లన్న,ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత, అనుమల్ల శారద,సిరిపురం సునిల్,చెక్కపల్లి అరుణశ్రీ,కత్తి రజిత,క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్ సాగర్,లక్ష్మీ మాల,ఆశా కార్యకర్తలు ఎదుల్ల జలజ,ఎదుల్ల సరిత, తల్లిదండ్రులు ఎదుల్ల అనిల్, రమ్య,మోదుంపెల్లి అంజలి,కాంపెల్లి రజిత, ఎదుల్ల సుజాత, ఎదుల్ల అంజలి,మక్తుమ్ బీ,హసీనా, జమ్మికుంట శ్రావణ్, తమ్మడవేణి సాయి తదితరులు పాల్గొన్నారు.

# బత్తుల సత్యనారాయణకు ఘన నివాళులు



**మందని, మార్చి 01 (ప్రజాజ్యోతి) :**
మంథని పట్టణ చౌరస్తాలో ఆదివారం బత్తుల సత్యనారాయణ చిత్రపటానికి విశ్వహిందూ పరిషత్ మంథని ప్రకండ కార్యదర్శి ఆధ్వర్యంలో మంత్రపురి విశ్వహిందూ పరిషత్ బృందం అలాగే హిందూ బంధువులు కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి మౌన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆయన సేవలను స్మరించుకుంటూ నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు, కార్యకర్తలు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వెటర్నరీ డాక్టర్స్ స్పోర్ట్స్ మీట్



**కరీంనగర్ టౌన్, మార్చి 1( ప్రజాజ్యోతి )**
తెలంగాణ వెటర్నరీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వెటర్నరీ డాక్టర్స్ స్పోర్ట్స్ మీట్ ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ ఉద్యోగ జేఏసీ చైర్మన్, టీఎన్జీవో ప్రెసిడెంట్ దారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జేఏసీ కన్వీనర్, టీజీవో ప్రెసిడెంట్ మడిపల్లి కాళిచరణ్, టీఎన్జీవో సెక్రటరీ లక్ష్మణ్ రావు కూడా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని వెటర్నరీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డా. రఘుపతి రెడ్డి, జనరల్ సెక్రటరీ కమలాకర్, కోశాధికారి విజయ్ భార్గవ, వైస్ ప్రెసిడెంట్లు అజయ్, అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వెటర్నరీ అధికారి డా. లింగారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్‌లతో పాటు టిఎన్జీవో, టీజీవో అధ్యక్షులు, కార్యదర్శులను ఘనంగా సత్కరించారు. టీజీవో కరీంనగర్ కార్యదర్శి డా. అరవింద్ రెడ్డి కూడా పాల్గొన్నారు. కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు మరియు వివిధ జిల్లాలకు చెందిన వెటర్నరీ వైద్యులు ఈ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్నేహభావం, ఐక్యతను పెంపొందించే ఈ క్రీడా వేడుక వెటర్నరీ వైద్యుల మధ్య సాన్నిహిత్యాన్ని బలోపేతం చేసింది.

# సర్పంచిని అభినందించిన ప్రజలు





**శంకరపట్నం, మార్చి,1 (ప్రజా జ్యోతి)**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మొలంగూర్ గ్రామంలో కాకతీయ నైజాం కాలంలో దూదుపాయి ఉండేది ఆ బావి గిరికలు చెడిపోయి సంవత్సరాలు గడిచిన కూడా అధికారులు గత పాలకులు పట్టించుకోకపోవడంతో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచ్ పూజారి రాజు స్పందించి ప్రజా అవసరాలను తీర్చేందుకు శ్రీకారం చుట్టి దూద్ బాయ్ నూతన గిరికాలను బిగించి ప్రజల కష్టాలను తీర్చారు గ్రామ ప్రజలతో పాటు వివిధ గ్రామ సర్పంచులు సేవలు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.



# నేనే రాజు నేనే మంత్రి

**గత రెండు సంవత్సరాలలో కార్యదర్శుల హవా**

**ఇష్ట రీతిన పర్మిషన్లు,నో సెట్ బ్యాక్**

**ఎంబి రికార్డులో అవకతవకలు**

**సర్పంచులు అధికారంలోకి రావడంతో**

**ఒక్కొక్కటిగా వెలుగులోకి**

మల్యాల, మార్చి 01 (ప్రజా జ్యోతి)

గ్రామ పంచాయతీల్లో గత రెండు సంవత్సరాలుగా 'ప్రజాస్వామ్యం' మచ్చుకైనా కనిపించలేదాని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్పంచుల పదవీకాలం ముగియడం, ఎన్నికలు వాయిదా పడటంతో పాలన మొత్తం అధికారుల చేతుల్లోకి వెళ్ళింది. గ్రామ పంచాయతీల వ్యవస్థ గాడి తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించిన వారు ప్రేక్షక పాత్రను వహించినట్టు వాదనలు వినిపిస్తున్నాయి.దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రస్థాయి అధికారులే "నేనే రాజు నేనే మంత్రి"లా గ్రామ పంచాయితీ కార్యాలయంలో చక్రం తిప్పారు . ఫలితంగా నిబంధనలు గాలికొదిలేసి, తమకు ఇష్టమొచ్చినట్లుగా వ్యవహరించారనే ఆరోపణలు ఇప్పుడు వెల్లువెత్తుతున్నాయి. ఆన్లైన్ వ్యవస్థ ఎంపీడీవో ఆఫీస్ కే పరిమితమై మాన్యువల్ పత్రాలకై గ్రామ పంచాయితీలకు వెళ్లిన గ్రామస్తులను పీడించిన వ్యవస్థను ప్రజలు నూతన సర్పంచుల సాక్షిగా ఈ సమయంలో ప్రశ్నిస్తున్నారు.

## ఇష్ట రీతిన పర్మిషన్లు, నో సెట్ బ్యాక్

మండలంలోని గ్రామాలలో భవన నిర్మాణ అనుమతుల విషయంలో కొందరు కార్యదర్శులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. కనీస సెట్ బ్యాక్ నిబంధనలు పాటించని ఇళ్లకు, వ్యాపార సముదాయాలకు అడ్డగోలుగా పర్మిషన్లు ఇచ్చారు. మల్యాల మేజర్ గ్రామపంచాయతీలో డబుల్ పర్మిషన్ బయటకు పొక్కడంతో మండలంలోని ఒక కీలక వ్యక్తి కలగజేసుకోవడంతో ఆ విషయం ఓపెన్ సీక్రెట్ గానే మిగిలిపోయింది. ఇట్టి విషయంలో కార్యదర్శిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఇష్ట రీతిన ఇచ్చిన పర్మిషన్ల వల్ల రోడ్ల విస్తరణకు ఆస్కారం లేకుండా సరిహద్దుల వరకు నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకోలేదు. దీనికి తగ్గట్టుగా మల్యల బ్లాక్ చౌరస్తా వద్ద ఎఫ్ టి ఎల్ లో ఉన్న స్థలంలో ఇంటి నిర్మాణానికి పర్మిషన్ ఏ విధంగా ఇచ్చారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు? ఆ భవనం నిర్మాణాన్ని ఆపివేయాలని ఇరిగేషన్ అధికారులు గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా నోటీసు తో సరిపెట్టిన వారి తీరు వారి పని నిబద్ధతకు అద్దం పడుతుంది. నిబంధనల ప్రకారం వదలాల్సిన ఖాళీ స్థలం విషయంలో రాజీపడి, పెద్ద మొత్తంలో ముడుపులు అందుకున్నట్లు విమర్శలు వస్తున్నాయి. దీనివల్ల భవిష్యత్తులో భారీ వర్షాల సమయంలో నీటి ప్రవాహం పెరిగి లోతట్టు ప్రాంతాలు మునిగిపోయే అవకాశం ఉంది. అంతేకాకుండా డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ లైన్ల ఏర్పాటుకు తీవ్ర ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉంది.

## సర్పంచులు అధికారంలోకి రావడంతో ఒక్కొక్కటిగా వెలుగులోకి

గత కొన్ని నెలలుగా కొత్తగా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన సర్పంచులు పంచాయతీ ఖాతాలను, రికార్డులను పరిశీలిస్తుండటంతో కార్యదర్శుల భాగోతం ఒక్కొక్కటిగా బయటపడుతోంది. ఇది కాకుండా నూతన సర్పంచులు బాధ్యతలు చేపట్టిన మొదటిసారి ఏర్పాటు చేసిన గ్రామసభలో సర్పంచ్ సాక్షిగా పంచాయతీ కార్యదర్శుల, కారోబార్ లపై గ్రామ ప్రజలు తీవ్ర విమర్శలు చేయడంతో కలగజేసుకున్న నూతన సర్పంచులు ప్రజలకు సర్ది చెప్పి కొంత గడవులో వివరణ కోరిన ఘటనలు మల్యాల మండలంలో నెలకొన్నాయి. "పంచాయతీలో రూపాయి నిధులు లేవు.. కానీ పనులన్నీ అయిపోయినట్లు రికార్డులు చెబుతున్నాయి" అని పలువురు సర్పంచులు వాపోతున్నారు. అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన వారితో ప్రస్తుతం కొత్త పాలకవర్గాలు తలలు పట్టుకుంటున్నాయి.

## విచారణకు డిమాండ్..

గత రెండేళ్లలో జరిగిన ప్రతి పైసా ఖర్చుపై, మంజూరు చేసిన అనుమతులపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. కలెక్టర్లు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆడిటింగ్ నిర్వహిస్తే తప్ప, గ్రామ పంచాయతీల ఖజానాకు జరిగిన నష్టం బయటపడదని మేధావులు అభిప్రాయపడుతున్నారు. ఇట్టి విషయంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో? గ్రామపంచాయతీలో జరిగిన అవకతవకలను ఎలా నిరూపిస్తారో? సంబంధిత అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు? గ్రామ పంచాయితీలకు జరిగిన నష్టాన్ని ఏరకంగా రికవరీ చేస్తారో ? వేచి చూడాల్సి ఉంది.

### ఎంబీ రికార్డుల్లో అవకతవకలు

పంచాయతీ నిధుల వినియోగంలో కీలకమైన 'మెజర్మెంట్ బుక్' ఇప్పుడు గ్రామాలలో చర్చనీయాంశంగా మారింది. కాగితాలకే పరిమితమైన పనులు గ్రామంలో పనులు జరగకపోయినా, పాత పనులకే కొత్త రంగులు పూసి బిల్లులు డ్రా చేసినట్లు తెలుస్తోంది. కొన్ని పనులకు అంచనాల పెంపు. చిన్న చిన్న మరమ్మతులకు భారీ అంచనాలు వేసి, నాణ్యత లేని పనులు చేపట్టి నిధులు పక్కదారి పట్టించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని కొన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలలో రికార్డుల గల్లంతు.కొన్ని చోట్ల కొత్త సర్పంచులు బాధ్యతలు తీసుకునే సమయానికి రికార్డులు అసంపూర్తిగా ఉండటం కొన్ని రికార్డులు మాయమైన ఘటనలు చోటు చేసుకుంటున్నట్లు వినికిడి. మల్యాల గ్రామపంచాయతీ రికార్డులో అవకతవకలు ఉన్నట్లు గత రెండేళ్ల వచ్చిన నిధులు ఉపయోగించిన నిధులు నిలువ ఉన్న నిధుల సమగ్ర నివేదిక ఇవ్వాలని సర్పంచ్ సాక్షిగా 16వ వార్డు మెంబర్ గాండ్ల జ్యోతి వేణు కార్యదర్శిని కోరిన ఘటన అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. కానీ రోజులు గడిచిన కొద్ది ఆ విషయంపై ప్రశ్నలు లేవనితే పరిస్థితి లేకపోవడంతో ఆ అంశం అర్ధాంతరంగానే ముగిసిపోయింది.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై నిషేధం కొనసాగింపు

ఎన్టి పి సి, మార్చి 01 (ప్రజా జ్యోతి)

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవనంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ప్రజల భద్రత, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌ల పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి అసాంఘిక చర్యలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ఈ నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. మద్యం మత్తులో రోడ్లు, వీధుల్లో అసభ్య ప్రవర్తన కారణంగా ప్రజలకు అసౌకర్యం కలుగుతోందని తెలిపారు. ఈ ఆదేశాలు మార్చి 1 నుంచి ఏప్రిల్ 1, 2026 వరకు అమల్లో ఉంటాయని, పరిస్థితులను బట్టి కాలపరిమితిని పొడిగించే అవకాశం ఉందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223తో పాటు



సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## డీజే సౌండ్స్, డ్రోన్లపై ఆంక్షలు

కమిషనరేట్ పరిధిలో అనుమతి లేకుండా డీజే సౌండ్స్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాన్ని కూడా పొడిగించినట్లు తెలిపారు. శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడం, చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ ఉపయోగించాలంటే సంబంధిత డివిజన్ ఏసీపీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

## సిటీ పోలీస్ చట్టం అమలు

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో సిటీ పోలీస్ చట్టం, పోలీస్ యాక్ట్ నిబంధనలు మార్చి 1 ఉదయం 6 గంటల నుంచి ఏప్రిల్ 1 ఉదయం 6 గంటల వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. ఈ కాలంలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఏ కార్యక్రమమైనా నిర్వహించాలంటే ముందస్తుగా పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలని సూచించారు. బంద్‌ల పేరిట సంస్థలు, కార్యాలయాలను బలవంతంగా మూసివేయించే ప్రయత్నాలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# బీసీలకు రాజ్యసభ రెండు సీట్లు కేటాయించాలి

కొండ.దేవయ్య.

వేములవాడ, మార్చి, 1 ప్రజా జ్యోతి.

బడ్జెట్లో బి.సి సంక్షేమముకొరకు జనాభా దామాషా పద్ధతి ప్రకారం నిధులు కేటాయించాలి. బి.సి సబ్ ప్లాన్ చట్టబద్ధంగా అమలు చేయాలి,రాష్ట్రము నుండి ఏప్రిల్ 9న ఖాళీ ఆగు సున్న రాజ్యసభ సీట్లను రెండు బీసీల కేటాయించాలి. రైతు భరోసా జావ్యంతో సన్న కారు చిన్న కారు ఎస్సీ ఎస్టీ బీసీ రైతన్నలుఅన్యాయం,అవుచు న్నారు. రాష్ట్రము నుండి ఏడుగురు రాజ్యసభ సభ్యుల్లో కేవలం ఇద్దరు మాత్రమే బీసీ సభ్యులు ఉన్నారు. జనాభా ప్రకారము, నలుగురు ఉండాలని దానిప్రకారం, బీ.సిలను నియమించాలని కోరుచు న్నాము. ఏప్రిల్ 9న ఖాళీ అయ్యేరాజ్యసభ సీట్లను ఇద్దరికీ,కేటాయించాలని, రాజ్యాంగంప్రకారం బీసీలనుగౌర వించినట్టు అవుతుందనికొండ.దేవయ్య అన్నారు. "రైతు భరోసా "ప్రభుత్వము సకాలంలో వేయక పోవడం వల్ల రైతులు బయట వారి దగ్గర అప్పులుచేసి నష్టపో తున్నారు ప్రభుత్వము సకాలంలో రైతు భరోసా వేయాలి. కార్యక్రమంలో, పొలాస నరేందర్, పోలాస.వాసు,చింతలకోటి.రామస్వామిగౌడ్,కాథరోజు.ప్రభాకర్,పొలాస హరీష్ పాల్గొన్నారు..



# కళలకు అద్దం పట్టిన "సారంగ్"

## ఘనంగా అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ వార్షికోత్సవం







**కరీంనగర్ టౌన్, మార్చి 1( ప్రజాజ్యోతి )**

స్థానిక వావిలాలపల్లిలోని మైదానంలో "సారంగ్" పేరుతో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలుఅల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ పాఠశాలలో అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, 24వ డివిజన్ కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణ రెడ్డి, ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. రామకృష్ణ, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజర య్యారు. కార్యక్రమాన్ని సరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలనతో సంప్రదాయ బద్ధంగా ప్రారంభించారు. విద్యార్థుల కేరింతల మధ్య ప్రారంభమైన ఈ వేడుకలో పలువురు అతిథులు మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని విధాల ప్రోత్సాహం అందించి, చదువుపై శ్రద్ధ పెంచే విధంగా ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల మాటలను పాటిస్తూ, తల్లిదండ్రుల మార్గదర్శకత్వంలో కృషి చేస్తే సమాజంలో అగ్రగాములుగా నిలుస్తారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న విద్యా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం విద్యా రంగంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అమలవుతున్న విద్యా విధానాలు స్ఫూర్తిదాయకమని, విద్యార్థుల అద్భుత ఫలితాలు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి చేస్తున్న కృషికి నిదర్శనమని ప్రశంసించారు. డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చు కోవాలని, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటే మరింత ఉత్తమ ఫలితాలు సాధించగలరని సూచించారు. నిష్ణాతులైన ఉపాధ్యాయుల బోధనతో విద్యార్థులు ఉన్నత స్థానాలు అధిరోహించగలరని తెలిపారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన "గువ్వ గొరింక", "తుమ్మెద తుమ్మెద", "బైలోని.. బైలోని" వంటి సాంస్కృతిక నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకు న్నాయి. ముఖ్యంగా విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీలలో మరియు పాఠశాల స్థాయి పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు, తల్లిదండ్రులు మరియు విద్యా ర్థులు పాల్గొన్నారు.




# కృష్ణవేణి స్కూల్లో ఫేర్‌వెల్ పార్టీ

**వేములవాడ, మార్చి 01 (ప్రజా జ్యోతి)**

వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి స్కూల్లో ఆదివారం ఫేర్‌వెల్ పార్టీ ఉత్సాహంగా నిర్వహించారు. 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, పాటలు, మిమిక్రీ ప్రదర్శనలు, వివిధ గేమ్స్ నిర్వహిస్తూ సందడిగా గడిపారు. కార్యక్ర మంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యా యులను శాలువాలతో సత్కరించి, బహుమతులు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబ రాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సన్నిధి వెంకట కృష్ణ మాట్లాడుతూ విద్యా ర్థులు క్రమశిక్షణతో చదువుకుని పదవ తరగతి పరీక్షలకు సిద్ధమై మంచి ఫలితాలు సాధించాలని ఆకాం క్షించారు.



# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారులకు దుస్తుల పంపిణీ.

**రాయికల్, మార్చి 01 (ప్రజా జ్యోతి)**

రాయికల్ పట్టణానికి చెందిన ఎనగందుల రవి – సంధ్య పెళ్లి రోజు సందర్భంగా అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని నిరుపేద చిన్నారులకు దుస్తువుల పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో మహేష్, శ్రీనివాస్, నరేష్,లింగం గౌడ్,శ్రీనివాస్, క్రాంతి ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.



# సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించిన

## యాదవ మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్

**గంభీరావుపేట, మార్చి 01 (ప్రజా జ్యోతి)**



గంభీరావుపేట మండలం లోని కొతపల్లి, రాజుపేట, కొలమాద్ది గ్రామలలో స్థానిక ఎన్నికలలో గెలుపు పొందిన మండల యాదవ సంఘం సభ్యులను ఆదివారం రోజున మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలో కొత్తపల్లి గ్రామం లో గెలిచిన యాదవ ఉప సర్పంచ్ ప్రియంక శ్రవణ్ యాదవ్ లకు రాజుపేట ఉప సర్పంచ్ రాజశేఖర్ యాదవ్ మరియు వార్డు సభ్యులు గంధం ఎల్లయ్య చిలుక సంతోష శ్రీనివాస్ బొల్లారపు బాలమని బొల్లారపు మధు యాదవ్ రాజుపేట వార్డు సభ్యులకు ముడికే సురేష్ యాదవ్ ముడికే ప్రసాద్ యాదవ్ ముడికే దేవవ్వ కొలమాద్ది వార్డు సభ్యులకు అగ్గతి లక్ష్మి దేవేందర్ యాదవ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం మండల నాయకులు మరియు గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు వివిధ గ్రామ సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు పాల్గొన్నారు కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చెవుల మల్లేశం యాదవ్ మండల యాదవ సంఘం ఉపాధ్యక్షులు మల్లారెడ్డిపేట సర్పంచ్ చేకూటి మహేష్ యాదవ్ మల్లెపల్లి సర్పంచ్ బొల్లు సత్తయ్య యాదవ్ గొడుగు దేవయ్య యాదవ్ బీనబైని శ్రావణ్ యాదవ్ మండల ఉపాధ్యక్షులు చంద్రం యాదవ్ అగ్గతి పోశయ్య మామిండ్ల రాజు యాదవ్ మండల కమిటీ సభ్యులు వెంకట యాదవ్ ఎలుక మల్లేష్ యాదవ్ ముడికే రాజయ్య బండి రాజయ్య బండి సత్యం అగ్గతి రమేష్ యాదవ్ పొన్నవేణి మల్లయ్య కొండ్లలా ఎల్లయ్యా ముడికే నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు చెక్ పెట్టిన నేషనల్ సేఫ్టీ వీక్ ప్రారంభం

## మంథని డిపోలో ఘన కార్యక్రమం




**మంథని, మార్చి 01 (ప్రజాజ్యోతి) :**

మార్చి 1 నుంచి 7 వరకు నిర్వహించే నేషనల్ సేఫ్టీ వీక్ సందర్భంగా ఆదివారం మంథని డిపోలో డిపో మేనేజర్ వి. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంథని అగ్నిమాపక అధికారి శివ శంకర వర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రమా దాలు ముందుగా తెలియజేయవని, వాటిని ఎదుర్కొనే సమయంలో తీసుకో వాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. భద్రత విషయంలో టీజీఎస్ఆర్టీసీ కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ సూపరిండెంట్ ఇక్బాల్, సెక్యూరిటీ కానిస్టేబుల్ రాకేష్‌తో పాటు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ కొనద్దని తండ్రి అన్నందుకు కొడుకు ఆత్మహత్య



**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 1(ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .మల్యాల గ్రామ పంచాయతీ .పరిధిలోని జగ్గయ్య పల్లె గ్రామానికి చెందిన. రెడ్డి మధుసూదన్ రెడ్డి. అప్పు చేసి ఇల్లు నిర్మించాడు. అప్పుచేసి ట్రాక్టర్ కొందా మని అన్నాడు. తండ్రి రామ్ రెడ్డి వద్దన్నాడు. దీనితో తీవ్ర. మనస్థాపన .చెంది క్రిమిసంహారక మందు సేవించాడు. కుటుంబీకులు.చికిత్స నిమిత్తం .కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రిలో .చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందా డు. కుటుంబీకుడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా. పోలీసులు కేసు నమోదు చేసి.శవాన్ని పోస్టు మార్గం నిమిత్తం ఆస్పత్రికి తరలించి నట్లు.తెలిపారు.

# అడవి పందిని. చంపిన వ్యక్తి

**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 1 (ప్రజాజ్యోతి)**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన. పల్లపు నరసయ్య 57 అనే వ్యక్తి. పెద్ద రాతుపల్లి. అడవిలో. విద్యుత్ తీగలు.అమర్చి . అడవిపందిని .చంపి. ఎక్సెల్ బండిలో. వేరే గ్రామాలకు తరలించి .అధిక ధరలకు మాంసాన్ని అమ్ముకుం టున్నాడు. పోలీసులు ఉదయం పెట్రో లింగ్. చేస్తుండగా. అనుమానంతో ఆయనను మందలించగా. ఒప్పుకున్నాడు. పందితో పాటు .ఆయనను పోలీస్ స్టేషన్కు తరలించి. తదుపరి చర్యల కొరకు. ఫారెస్ట్ అధికారులకు. అప్పగించినట్లు. పోలీసులు తెలిపారు

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య...

**జగిత్యాల, మార్చి 01 (ప్రజా జ్యోతి)**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మచ్చ బొల్లారం కు చెందిన పన్నీరు వెంకటరావు తండ్రి పేరు కోటయ్య , 50 సంవత్సరాలు వడ్డెర అను అతడు గత మూడు సంవత్సరాల నుండి మెట్ పెల్లి పట్టణంలో మేస్త్రి పని చేస్తూ ఉండేవాడు. చాలాకాలంగా మద్యం తాగుడుకు బానిసైనాడు,గత నెల 24 వ తేదీ సాయం కాలం 4:00 గంటలకు వెంకట్రావు మద్యం మత్తులో మెట్ పెల్లి పట్టణంలో ఎస్సారెస్పీ కాలువ బ్రిడ్జి పైనుండి నీటిలో దూకగా, గత కొద్ది రోజులుగా వెంకట్రావు కోసం వెతుకుతున్న క్రమంలో, ఆదివారం 11 గంటల సమయంలో వెంకట్రావు మృతదేహం స్థానిక నరసింగాపూర్ గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాలువ గేట్ దగ్గర మృతదేహం దొరికింది. మద్యానికి బానిసై మద్యం మత్తులో కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి భార్య తన్నీరు పద్మ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో బీర్ పూర్ హెచ్.ఎం. జూపాక సుదర్శన్‌కు ప్రశంసా పత్రం



బీర్ పూర్, మార్చి 01 (ప్రజా జ్యోతి)

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని (స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) గోదావరి ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌లో బీర్ పూర్ మండలానికి చెందిన ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ అరుదైన గౌరవం అందుకున్నారు. “డెవలపింగ్ సైంటిఫిక్ టెంపర్ అండ్ క్రిటికల్ థింకింగ్” అనే థీమ్ కింద నిర్వహించిన ఈ సెమినార్‌లో రాష్ట్రవ్యాప్తంగా 105 పరిశోధన పత్రాలు సమర్పించగా, కేవలం 32 పత్రాలు మాత్రమే తుది ప్రదర్శనకు ఎంపిక య్యాయి. జగిత్యాల జిల్లా నుంచి పీ.ఎం. శ్రీ ఎంపీపీఎస్ బీర్ పూర్ ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం. జూపాక సుదర్శన్ సమర్పించిన “శాస్త్రీయ దృక్పథం ద్వారా విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించడం” అనే పరిశోధన పత్రం రాష్ట్ర స్థాయికి ఎంపికై అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ సందర్భంగా ఎస్.సి.ఈ.ఆర్.టి డైరెక్టర్ జి. రమేష్ చేతుల మీదుగా సుదర్శన్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అలాగే “డెవలప్మెంట్ సైంటిఫిక్ టెంపర్ అండ్ క్రిటికల్ థింకింగ్ - 2026” మాడ్యూల్‌ను కూడా ఆయనకు అందజేసి అభినందించారు. మ్యాథ్స్ అండ్ సైన్స్ ఇన్చార్జ్ డాక్టర్ ఎ. వాణి, ఈడి మధుసూదన్, జడ్జిమెంట్స్ విజయభాస్కర్ రెడ్డి, శ్యామ రావు తదితరులు పాల్గొన్నారు. గత ఏడాది “గుడ్ ఫుడ్ - గుడ్ ఎడ్యుకేషన్” అనే అంశంపై పరిశోధన పత్రాన్ని ప్రదర్శించిన సుదర్శన్, ఇప్పుడు రెండోసారి కూడా రాష్ట్ర స్థాయికి ఎంపికవ్వడం విశేషం. ఈ విజయం పట్ల బీర్ పూర్ గ్రామస్తులు, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## నేత్రదానంతో ఇద్దరికి వెలుగులు

### భార్య మృతిలోనూ సమాజహితం చాటిన జర్నలిస్టు మారుతి

గోదావరిఖని, మార్చి 1 (ప్రజాజ్యోతి):



భార్య మృతిలోనూ సమాజానికి మేలు చేయాలనే మానవతా దృక్పథంతో నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచారు గోదావరిఖనికి చెందిన సీనియర్ జర్నలిస్టు జక్కం మారుతి. ఆయన సతీమణి ప్రేమలత (68) ఆదివారం తెల్లవారుజామున స్వగృహంలో గుండెపోటుతో కన్నుమూశారు. తీవ్ర వ్యక్తిగత విషాదంలోనూ సమాజహితం దృష్ట్యా మారుతి కుటుంబ సభ్యులు ప్రేమలత నేత్రాలను దానం చేయాలని నిర్ణయించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించి ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్కు అందజేశారు. ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కార్నియాలను హైదరాబాద్‌కు తరలించారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ అపారమైన దుఃఖంలోనూ నేత్రదానం చేసి ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన మారుతి కుటుంబ సభ్యులు సమాజానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ప్రేమలత భౌతికంగా దూరమైనప్పటికీ ఆమె నేత్రాలు మరో ఇద్దరికి చూపునిస్తూ జీవిస్తూనే ఉంటాయని తెలిపారు. నేత్రదానానికి సహకరించిన కుటుంబ సభ్యులు సతీష్ సరిత, సురేష్ సంతోష్, జక్కం సత్యనారాయణ జ్యోతి, గోపమ్మ శంకరయ్యలను పలువురు అభినందించారు. మారుతి కుటుంబాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాధవరావు, సీనియర్ జర్నలిస్టులు ఎల్లంకి లచ్చయ్య, వేల్పుల నారాయణ, మామిడి కుమారస్వామి, సాగర్, దబ్బెట శంకర్‌తో పాటు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి తదితరులు పరామర్శించి అభినందనలు తెలిపారు. మరణానంతరం కూడా జీవితం కొనసాగుతుందనే గొప్ప సందేశాన్ని నేత్రదానం ద్వారా మారుతి కుటుంబం సమాజానికి అందించిందని పలువురు పేర్కొన్నారు.

# నేను మాట నిలబెట్టుకున్నా

## కాంగ్రెస్‌ను నిలదీయండి: కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్ బ్యూరో, మార్చి 1( ప్రజాజ్యోతి )

బీజేపీ బలపర్చిన సర్పంచు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల ప్రోత్సాహక నిధులు అందజేస్తానన్న హామీని నిలబెట్టుకున్నానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని గన్నేరువరం మండలం పీచుపల్లి, కోహెడ మండలం విజయనగర్ కాలనీ గ్రామ పంచాయతీలకు తన ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో గ్రామ సర్పంచులకు నిధుల సర్క్యులర్ ప్రతులను అందజేశారు. విజయనగర్ కాలనీలో జరిగిన సభలో మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, భవిష్యత్తులో కూడా కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు. “నేను ఏమి తెచ్చానని విమర్శించే వారిని పట్టించుకోను. నా లక్ష్యం గ్రామాల అభివృద్ధి” అని స్పష్టం చేశారు.

పీచుపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులు అందజేస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1203 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమైనప్పటికీ, ఇప్పటివరకు ఒక్క పైసా కూడా విడుదల కాలేదని విమర్శించారు. ఒక్కో పంచాయతీకి రూ.10 లక్షల చొప్పున మొత్తం రూ.120.30 కోట్లు ఇవ్వాల్సి ఉన్నదని పేర్కొన్నారు. హామీలిచ్చి అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, సీఎం రేవంత్ రెడ్డి గత ప్రభుత్వాన్ని మించిపోయారని ఆరోపించారు. గతంలోనూ ఏకగ్రీవ పంచాయతీలకు ప్రోత్సాహక నిధులు ఇస్తామని ప్రకటించి అమలు చేయలేదని అన్నారు. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు.గ్రామ పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తగిన నిధులు ఇవ్వడంలేదని, కేంద్ర ప్రభుత్వం దశల వారీగా వెయ్యి కోట్లకు పైగా నిధులు మంజూరు చేసిందని తెలిపారు. కేంద్ర నిధులతోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం పాత్ర లేదని విమర్శించారు. గ్రామ స్వరాజ్యం, గాంధీ ఆశయాల గురించి మాట్లాడే ముందు హామీలు నెరవేర్చాలని సూచించారు.



## ఓదెల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న

# ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి ప్రతినిధి , మార్చి 01 (ప్రజా జ్యోతి)

పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ఆదివారం కుటుంబ సమేతంగా ఓదెలలోని ప్రసిద్ధ ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం బోనాలు సమర్పించి, పట్నాలు వేసి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు. తదుపరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి కండువాలు, జ్ఞాపికలతో ఎమ్మెల్యే విజయరమణారావు గారు మరియు వారి కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య, ఈవో సదయ్య, ఆలయ కమిటీ డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచులు, ఆలయ అర్చకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.





